## ఆ వైరస్‌తో ఆందోళన వద్దు:ఐఎంఏ




5

కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
ఆదివారం 12 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం





- అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు
- జనవరి 26 నుంచి పేదోడు మెచ్చే నాలుగు హామీలు అమలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం అర్బన్ మల్లెమడుగు గ్రామంలో శనివారం జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పట్టాలు అందించారు. లబ్ధిదారుల కోరిక మేరకు వారి ప్లాట్లలోకి వెళ్లి పాలను పొంగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ఇచ్చిన మాట ప్రకారం సంక్రాంతికి ముందే అర్హులైన పేదలకు ఇళ్ల పంపిణీ ప్రక్రియ మొదలైందని అన్నారు. అందులో భాగంగా ప్రస్తుతం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చి పట్టాలు మిగతా 2లో..

## స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- పాత నీరు పోతే... కొత్త నీరు వస్తుంది...
- పార్టీ వీడి పోయేవాళ్ళు పోతే... వచ్చే వాళ్ళు వస్తారు...
- రానున్నది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం...
- కాబోయే ముఖ్యమంత్రి కేసీఆరే
- బీఆర్ఎస్ నేతలు తాతా మధు, సండ్ర, లింగాల

4





4

## త్రివేణిలో ముగ్గుల పోటీ

## మారెడ్డి వెంకట నర్సయ్యకు కన్నీటి వీడ్కోలు

- మేనమామ పాడెమోసిన నామ సోదరులు..
- అంతిమ యాత్రలో పాల్గొన్న జిల్లా ప్రముఖులు
- శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన మారెడ్డి సోదరులు

3





## పర్ణశాల రామయ్యను దర్శించుకున్న విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్  అన్వేష్ రెడ్డి వారి కుటుంబ సమేతంగా దక్షిణాది ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటైన  పర్ణశాల సీతారామచంద్రస్వామి  వారిని దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా  ఆలయ సంప్రదాయాలతో వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు  అనంతరం వారు సీతమ్మ వారి కుటీరం  ప్రాంతాన్ని తిలకించి, సీతమ్మ వారి నార చీరల గుర్తుల ప్రాంతాన్ని  సందర్శించారు. ఈ  కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి అనిల్ కుమార్, శేషం కిరణ్ కుమారాచా ర్యులు,  భార్గవాచార్యులు భద్రాద్రి కొత్తగూడెం కిసాన్ సెల్ అధ్యక్షులు ఏలూరి కోటేశ్వరావు,టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వీరమాచి నేని వినిల్, టీపీసీసీ మీడియా,&కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా, మండల వైస్ ప్రెసిడెంట్ తెల్లం హరికృష్ణ, సీనియర్ నాయకులు దర్శి సాంబశివరావు,ఆకుల కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్, కారం నవీన్, దర్శి వెంకయ్య చౌదరి,కాగితల శివ,కొమరం గజేంద్ర, తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి పెద్ద నల్లబల్లి క్రైస్తవ సంఘ సభ్యులు సత్కారం



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్మగూడెం పర్యటనలో భాగంగా శనివారం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు  మండల పరిధిలోని పెద్దనల్లబల్లి గ్రామాన్ని సందర్శించగా ఆ గ్రామ క్రీస్తు దేవాలయం సంఘసభ్యులు  శాసనసభ్యులు తెల్లంవెంకటరావు కి ఆత్మీయంగా క్రీస్తు దేవాలయానికి  ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రీస్తు దేవాలయం సంఘ సభ్యులు ఆయనకు శాలువా కప్పి  ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరూ తమ జీవితాలను సార్ధకంచేసుకుంటూ,ఇతరలకు తోడ్పాటుగా నిలవడమే క్రీస్తు చూపిన గొప్పమార్గమని సభ్యులనుద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమం లో  ఫాస్టర్ డేవిడ్ వివేకానంద నిర్మల గడిదేసి మోహన్రావు .సంపత్ కుమార్ .బడుగు పావని  పూసం మనీ.  పూసం నైటింగేల్, చిట్టి మల్ల దేవరాజు  కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదోడి బ్రాండ్ ఇందిరమ్మ రాజ్యం

(మొదటిపేజీ తరువాయి..)

అందించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిందని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీలు, గ్రామ పెద్దలు నిర్ణయం మేరకే అర్హులను గుర్తించడం జరుగుతుందని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాని వారు ఎవరో రెచ్చగొట్టే మాటలు విని అభద్రతకు లోను కావొద్దని  పేదలకు సూచించారు. మరో పదిహేను రోజుల్లో అంటే ఈ నెల 26వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసేందుకు ఇచ్చిన మాట ప్రకారం మరో నాలుగు హామీలను



నెరవేరుస్తున్నట్లు తెలిపారు. భూమి లేని రైతు



కూలీలకు రెండు విడతలుగా ఏడాదికి రూ. 12వేలు ఇచ్చే కార్యక్రమం, భూమి ఉండి సాగు చేసుకునే ప్రతి రైతుకు ఎకరాకు ఏడాదికి రూ. 12 వేలు, అర్హులైన ప్రతి పేదవాడి కుటుంబానికి రేషన్ కార్డు ఇచ్చే ప్రక్రియతో పాటు ఇల్లు కట్టుకోవడానికి రూ. 5లక్షలు ఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ మొదలవుతుందని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి న్యాయం చేకూరే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, 1వ, 59వ,60వ డివిజన్ల కార్పొరేటర్లు హుస్సేన్ , నిరంజన్, బట్టపోతుల లలితా రాణితో పాటు వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ  నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జిత్ సింగ్ దల్లే వాల్ నిరాహార దీక్షకు ఎస్కేయం మద్దతు

### ఖమ్మంలో సంఘీభావ దీక్ష

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జగ్జిత్ సింగ్ నిరాహారదీక్షకు సంఘీభావంగా ఖమ్మం పాత బస్టాండ్ వద్ద శనివారం నాడు కార్మిక కర్షిక రైతు సంఘాల ఎస్ కే యం ఆధ్వర్యంలో సంఘీభావ దీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వల్ల వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో పడుతున్నది అని ఎస్కేయం రాష్ట్ర నాయకులు నల్లమల వెంకటేశ్వర్లు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు కార్యదర్శి మాదినేని రమేష్ బొంతు రాంబాబు మాస్ లైన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మరీదు నాగేశ్వరరావు పాల్గొని ప్రసంగించారు సమగ్ర వ్యవసాయ చట్టం ఏర్పాటు చేసి చట్టబద్ధమైన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కేంద్ర



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పగిడిపల్లి ఏసు తాటి వెంకటేశ్వర్లురైతు సంఘాల నాయకులు బండి రమేష్  కాంగ్రెస్ కార్మిక నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.



## పర్ణశాల ఆలయంలో  కూడార్తై మహోత్సవం

**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

ప్రముఖ పుణ్యక్షేత్రం పారశాల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసంలో జరుగు కూడార్తై మహోత్సవాన్ని కన్నుల పండగగా ఘనంగా జరిపారు. ఈ మహోత్సవం సందర్భంగా  ఆలయ అర్చకులు వేదపండితులు గోదా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 108 గిన్నెలలో ప్రత్యేకంగా తయారు చేసిన పాయసాన్ని స్వామివారికి నివేదన చేసారు అనంతరం ఆలయంలో దర్శనానికి వచ్చిన భక్తులుకు అందజేసారు ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్  అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు  కిరణ్ కుమార్ ఆచార్యులు  భార్గవాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మారెడ్డి వెంకట నర్సయ్యకు కన్నీటి వీడ్కోలు

- మేనమామ పాడెమోసిన నామ సోదరులు..
- అంతిమ యాత్రలో పాల్గొన్న జిల్లా ప్రముఖులు
- శాస్త్రోక్తంగా అంతిమ సంస్కారాలు నిర్వహించిన మారెడ్డి సోదరులు







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తమ మేనమామ మారెడ్డి వెంకట నరసయ్య పాడే మోసి అంతిమయాత్రలో, దహన సంస్కారాలలో పాల్గొని నామ సోదరులు తమ రక్త సంబంధానికి ఉన్న విలువను చాటుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఖమ్మం నగరానికి చెందిన మారెడ్డి వెంకట నరసయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎంపీ, బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు మాతృమూర్తికి స్వయంగా సోదరుడైన వెంకట నరసయ్య మృతి చెందారన్న వార్త తెలుసుకున్న ఖమ్మం ఉమ్మడి జిల్లాకు చెందిన అనేక మంది రాజకీయ సామాజిక రంగాలకు చెందిన ప్రముఖులు ఖమ్మంలోని టిడిపి కార్యాలయానికి ఎదురుగా ఉన్న బ్యాంక్ కాలనీలోని ఆయన స్వగృహంలో వెంకట నరసయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి కన్నీటి వీడ్కోలు పలికారు. మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, ఆయన సతీమణి చిన్నమ్మ, వారి కుమారుడు భవ్యతేజ, కోడలు, నామ సోదరుడు నామ రామారావు వారి కుమారుడు సాయిరాం, సోదరులు సీతయ్య, కృష్ణయ్య, సోదరిమణులు ధనమ్మ వారి కుమారుడు శ్రీను, తులసమ్మ వారి కుటుంబ సభ్యులతో సహా విచ్చేసి వారి ఆత్మీయ బంధువుకు కడసారి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన అనేకమంది రాజకీయ ప్రముఖులు వెంకట నరసయ్య పార్థివ దేహాన్ని సందర్శించారు. కాగా నామ, ఆయన సోదరులు వారి మేనమామతో వారికి ఉన్న అనుబంధాన్ని గత కాలపు జ్ఞాపకాలను గుర్తు చేసుకుని కన్నీటి పర్యంతమయ్యారు. మారెడ్డి వెంకట నరసయ్య మృతి చెందారని తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రాజకీయ, సామాజిక సంఘాల



ప్రముఖులు శనివారం ఉదయం వెంకట నరసయ్య గారి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మారెడ్డి వెంకటనర్సయ్య ముగ్గురు కుమారులు... మారెడ్డి సీతారామయ్య, నాగేశ్వరరావు, వీరయ్య వారి తండ్రి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు,మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణం, బిఆర్ఎస్ జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, డిసిసిబీ



డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పోరేటర్ దండా జ్యోతి రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, బిఆర్ఎస్ చింతకాని మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, చింతకాని మండల మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు, బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోతుకూరి సుధాకర్, మాజీ సర్పంచ్ మెంటెం రామారావు, మోరంపూడి ప్రసాద్ రావు, గోద్దేటి మాధవరావు,టిడిపి జిల్లా సీనియర్ నాయకులు కేతినేని హరీష్, తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, తన్నీరు రవి, బత్తుల శ్రీను, మోతుకూరి శ్రీను, సామినేని శేషగిరిరావు, యువజన నాయకులు చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగరం దాసాంజనేయ స్వామి ఆలయంలో వైభవంగా ధనుర్మాస వ్రత ఉత్సవాలు



**దుమ్ముగూడెం కెరటం న్యూస్**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీ నగరం లో శ్రీ దాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవాలు అత్యంత వైభోగంగా జరుగుతున్నాయి ఈ వ్రత ఉత్సవాలలో భాగంగా శనివారం కూడార్రై మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన వేలంపాటలో కొండపల్లి రవీంద్రారెడ్డి శ్రీమతి నాగలక్ష్మి స్వప్న లు ఐదువేల 116 రూపాయలకి అక్షయపాత్ర ని సొంతం చేసుకోగా ఆలయ కమిటీ ప్రెసిడెంట్ శ్రీరపు వీర రాఘవ రెడ్డి సమక్షంలో వారికి అందజేసారు. కూడా రి మహోత్సవంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి 108 గిన్నెలతో క్షీరాన్నం వండి స్వామివారికి నివేదన జరిపారు ఈ సందర్భంగా ప్రతిభక్తులు 151 రూపాయలు చెల్లించి కూడా రేగిన్నాలని అందజేసారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామివారి యొక్క కృప అనుగ్రహానికి పాత్రులైయ్యారు ఈ కార్యక్రమంలో ప్రివేణి, అప్పల రెడ్డి, శివరావు, నరేందర్ రెడ్డి, సాయి మాధవి, ఝాన్సీ, భావన మల్లికాంబ,సరోజ, అలివేలు, రమణమ్మ, కాంతన, అంజలి తదితరులు పాల్గొన్నారు.

## 300 కుటుంబాలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి

- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరిన రాయిగూడెం గ్రామస్తులు



**ఖమ్మం:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో నేలకొండపల్లి మండలం రాయి గూడెం గ్రామానికి చెందిన 300 కుటుంబాలు చేరాయి. సొసైటీ డైరెక్టర్ కోసూరి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సూరేపల్లి సుజాత, సూరేపల్లి ప్రభాకర్, సూరేపల్లి ప్రేమ్ కుమార్ తదితరులు ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# బీఆర్ఎస్ నేతలకు శుభాకాంక్షలు

- మధిర మునిసిపల్ చైర్మన్ నివాసంలో భేటీ

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత జయకర్ ఆహ్వానం మేరకు మధిరలోని వారి స్వగృహాన్ని సందర్శించి వారికి నూతన సంవత్సర మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ సందర్భముగా వారు మున్సిపల్ పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, రంగిశెట్టి కోటేశ్వరరావు, మధిర



నగర మరియు మండల పార్టీ అధ్యక్షులు కను మూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, విక్కీ కృష్ణ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## ముత్తమాలకి ఆత్మీయ సన్మానం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన "ముత్తమాల ప్రసాద్ గారికి" నేడు ఖమ్మం "రిషి గ్లోబల్ ఇనిస్టిట్యూట్"లో మాల మహానాడు రాష్ట్ర కో కన్వీనర్, ముఖ్య అతిధి పల్లా రాజశేఖర్ అడ్వకేట్, ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ అడ్వకేట్ అధ్యక్షతన ఘనంగా సన్మానోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ ప్రసాద్ గారు ఉద్యోగం రిత్యా, యూనియన్ పరంగా ఎంతో కష్టపడి అంచెలంచెలుగా రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్షులుగా ఎదుగుతూ సామాజిక స్ఫూర్తి తో పనిచేస్తూ ఉద్యోగుల సమస్యల పై నిరంతరం పోరాడుతున్నారు అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో జంగం లక్ష్మణ్ రావు, రెంటాల ఆనంద్,గుడిపూడి కృష్ణ, దాసరి శ్రీనివాస్, కరాటే వేణు, కుమ్మరి వీరబాబు, వరికూటి మోహన్, కనపర్తి సంజీవరావు, అంజి, ఆమదాల ఉపేందర్, దుంపల హరీష్, కొట్టె సాయిలు, నాగండ్ల జగన్, గండమళ్ళ అశోక్, జమ్మి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## గుమ్మడిని పరామర్శించిన జాక్ నాయకులు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం నగరానికి చెందిన మాల మహానాడు నాయకులు గుమ్మడి కనకరాజు కంటి సమస్య తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎస్ సి వర్గీకరణ వ్యతిరేక కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పల్లా రాజశేఖర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం తదితర నాయకులు వికలాంగుల కాలనీలో కనకరాజు నివాస గృహంలో పరామర్శించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకోవాలని ప్రజా క్షేత్రంలోకి రావాలని కోరారు. మాల మహానాడు నాయకులు వరద నరసింహారావు అమర్లపూడి బాలరాజు తమ వంతుగా ఆర్థిక సహాయం చేసి నారు దామల్ల సత్యం వరద నరసింహారావు లు గుమ్మడి తో మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని సరోజినీ కంటి ఆసుపత్రి లో వైద్యం చేయించటానికి తమవంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో నాయకులు లింగాల రవికుమార్ ఊట్కోజు జగన్ దాసరి శ్రీను న్యాయవాది మర్రి ప్రకాష్ జంగం లక్ష్మణ్ రావు కొరివి దయానంద్ కొరివి భాస్కర్ కొట్టె సుధాకర్ పేరం మల్లయ్య కాలంగి దేవిడ్ కందుల అనిల్ కాసిమల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- **పాత నీరు పోతే... కొత్త నీరు వస్తుంది...**
- **పార్టీ వీడి పోయేవాళ్ళు పోతే... వచ్చే వాళ్ళు వస్తారు...**
- **రానున్నది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం...**
- **కాబోయే ముఖ్యమంత్రి కేసీఆరే**
- **బీఆర్ఎస్ నేతలు తాతా మధు, సండ్ర, లింగాల**



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటుకునేలా కార్యకర్తలు నాయకులు ఎక్కువ స్థానాల్లో గెలుపొందేలా కృషి చేయాలని బి ఆర్ ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, సీనియర్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు, పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాబోయేది రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అని, కొంతమంది పార్టీని వీడినంత మాత్రాన బియర్స్ పార్టీకి వచ్చిన నష్టం ఏమీ లేదని వారు అన్నారు. వెళ్ళే వాళ్ళు వెళ్తారు వచ్చేవారు వస్తూనే ఉంటారు పాతనీరు వెళ్ళిపో తేనే కొత్త నీరు వస్తుందని వారు తెలిపారు. మధిర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో జరిగిన మీడియా చిట్ చాట్ లో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మధిర బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగా ల కమల్ రాజు, మాజీ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మధిర బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా చిట్ చాట్ సమావేశం లో బీ పార్టీ జిల్లా నాయకత్వం పార్టీలో ఒకరు పోతే ఇంకొకరు వస్తారు.. పాత నీరు పోతే కొత్త నీరు వస్తుంది అని ప్రజలే పార్టీకి పట్టు కొమ్మలు ప్రజలు ప్రజలు అండతోనే నాయకులు అవుతారు, ప్రజలు నాయకులు పార్టీ మారిన ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారు అని అన్నారు, అమలు కానీ ఆరు గ్యారెంటీ లు అమలు అవ్వాలి అంటే స్థానిక సంస్థలలో బీ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు బీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# త్రివేణిలో ముగ్గుల పోటీ





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

సంక్రాంతి పండుగ సందర్భంగా త్రివేణి పాఠశాల ఖమ్మంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. అలాగే స్త్రీలకు ముగ్గుల పోటీ పురుషులకు పతంగులు తయారు చేయడంలోనూ పోటీలను నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పోటీలో పాల్గొని పాఠశాల ఆవరణలో రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభను ఆవిష్కరించారు. రంగురంగుల పతంగులను తయారుచేసి ఆకాశంలో ఎగరేసి రంగుల మయం చేశారు. పంటలు చేతికొచ్చి రైతులంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## కరివేద అప్పారావు చిత్ర పటానికి బీఆర్ఎస్ నేతల నివాళులు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర సుశీల డిగ్రీ కాలేజీ సంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు గారి తండ్రి కరివేద అప్పారావు గారి కర్మకు ఎమ్మెల్సీ %ద% ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై, అప్పారావు గారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మధిర నగర మరియు మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాస్ మరియు కనుమూరు వెంకటేశ్వరరావు, నాయకులు తాళ్లూరి జీవన్, మొండితోక జయకర్, రంగశెట్టి కోటేశ్వరరావు, కర్నాటి శ్రీనివాస రావు మరియు తదితర మధిర నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# ఆ వైరస్‌తో ఆందోళన వద్దు:ఐఎంఏ

- **అవగాహన కలిగి ఉంటే చాలు...**
- **ప్రజలకు ఆరోగ్య పరంగా ఏ కష్టం వచ్చినా ఐఎంఏ అండగా ఉంటుంది..**
- **హెచ్ ఎంపీవీ అవగాహనపై కరపత్రం విడుదల చేసిన ఐఎంఏ**



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ప్రపంచంలోని వివిధ దేశాలలో హెచ్‌ఎంటీవీ అనే వైరస్ విజృంభించి ప్రజారోగ్యాన్ని అతలాకుతలం చేస్తోందని ప్రసారమాధ్యమాల్లో వస్తున్న కథనాలు పూర్తిగా నమ్మి ప్రజలు ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణ రావు, ప్రధాన కార్యదర్శి కె జగదీష్ బాబు, సీనియర్ వైద్యనిపుణులు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్, ట్రెజరర్ స్వప్న, ప్రెసిడెంట్ ఎలక్ట్ డా. రెహనా బేగం తదితరులు అన్నారు. హెచ్‌ఎంటీవీ వైరస్ పై అవగాహన కల్పిస్తూ శనివారం ఖమ్మం హాల్లో ప్రత్యేకంగా ఓ కరపత్రాన్ని అయ్యే ఆధ్వర్యంలో విడుదల చేశారు ఈ సందర్భంగా ఐఎంఏ ఖమ్మం జిల్లా బాధ్యులు మాట్లాడుతూ.. హెచ్‌ఎంటీవీ వైరస్ వ్యాప్తిపై భయాన్ని విడుదామని జాగ్రత్తలు పాటిద్దాం అని వారు తెలిపారు చైనాలో హ్యూమన్ మ్యాటెన్యూమో వైరస్ వ్యాప్తి గురించి వివిధ ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ద్వారా వస్తున్న వార్తలు చాలామందిని భయాందోళన గురిచేస్తున్నాయని వారు తెలిపారు ఇలాంటి సందర్భాల్లో ఐఎంఏ ఖమ్మం జిల్లా కమిటీ ప్రజలకు వైరస్ పై అపోహలు అనుమానాలు పై అవగాహన కల్పించాలని మంచి ఉద్దేశంతో ప్రత్యేకంగా కరపత్రాన్ని విడుదల చేస్తున్నామని వారు తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి శీతాకాలంలో పెరుగుతుంది, ఇది ముఖ్యంగా 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు, 65 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులు, రోగనిరోధక శక్తి లేని వ్యక్తులు, ఆస్తమా మరియు సీఓపీడీ తో బాధపడుతున్న వారికి వ్యాపించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వారు తెలిపారు.




**వ్యాధి లక్షణాలు పరిశీలిస్తే...**

జలుబు, దగ్గు, గొంతునొప్పి, జ్వరం, ఊపిరి ఆడకపోవడం, శరీర నొప్పులు ఉంటాయని తెలిపారు. హెచ్ ఎంపీవీ ఇన్ఫెక్షన్ నుండి రక్షణ పొందడానికి చేయవలసినవి మరియు చేయకూడనివి గురించి ప్రజలు తెలుసుకోవాలని వారు సూచించారు. ముఖ్యంగా.. తుమ్మినప్పుడు మరియు దగ్గినప్పుడు మన నోటిని మరియు ముక్కును కర్చీఫ్ లేదా టిష్యూ పేపర్‌తోఅడ్డు వుంచాలని తెలిపారు. మన చేతులను తరచుగా సబ్బు మరియు నీరు లేదా ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్ తో కడగాలి. రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా వుండండి. ఫ్లూతో బాధపడుతున్న వ్యక్తుల నుండి మీటర్ పొడవు కంటే ఎక్కువ దూరంలో ఉండండి. ముందుజాగ్రత్తగా మాస్క్ ఉపయోగిద్దాం., జ్వరం, దగ్గు మరియు తుమ్ములు ఉంటే బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండాలని వారు తెలిపారు. పౌష్టికాహారం తీసుకోవాలి మరియు పుష్కలంగా నీరు త్రాగాలని అన్నారు. స్వచ్ఛమైన బాహ్య గాలిలో గడపడం ద్వారా వైరస్ వ్యాప్తిని నివారించవచ్చని తెలిపారు. అనారోగ్యంతో ఉన్నపుడు ఇంట్లోనే ఉండాలి మరియు ఇతరులతో పరిమితంగా మెదలాలని సూచించారు. కరచాలనం వద్దన్నారు. టిష్యూ పేపర్ మరియు రుమాలు పునర్వినియోగం మంచిదని తెలిపారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు. కళ్ళు, ముక్కు మరియు నోటిని తరచుగా తాకడం. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం. వైద్యుడిని సంప్రదించకుండా మందులు తీసుకోవడం (స్వీయ మందులు) మంచిది కాదన్నారు. హ్యూమన్ మెటాన్యూమోవైరస్ ఇన్ఫెక్షన్ గురించి ముందు చూపుతో ఉండండి. 2023తో పోలిస్తే 2024 డిసెంబర్లో కేసుల్లో గణనీయమైన పెరుగుదల లేదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఆ.వైరస్ వల్ల కలిగే హానికరమైన సమస్యల నుండి రక్షణకు కావలసిన రోగనిరోధక శక్తి మనందరికీ ఇప్పటికే ఉన్నదని గుర్తిద్దాం, ఆందోళన వీడుదామని పిలుపునిచ్చారు. వైరస్ వ్యాప్తిపై అప్రమత్తతతో ఉందాం.. అనుకోని పరిస్థితులు ఏర్పడినప్పటికి ఐఎంఏ ఖమ్మం వైద్యులుగా ఎటువంటి క్లిష్ట పరిస్థితిని అయినా ఎదురుకోవడానికి మేమంతా సిద్ధంగా ఉన్నామని వారు హామీ ఇచ్చారు.

# మారెడ్డి వెంకటనర్సయ్యకు బీఆర్ఎస్ నేతల నివాళులు





ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ మాజీ లోకసభ నేత మరియు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు మేనమామ మారెడ్డి వెంకట నరసయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసిన చేసిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య. అనారోగ్యంతో శనివారం తెల్లవారుజామున మరణించిన మారెడ్డి వెంకట నరసయ్య మృతదేహాన్ని ఖమ్మంలోని వారి స్వగృహం నందు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నామా నాగేశ్వరరావు మేనమామ శ్రీ మారెడ్డి వెంకట నరసయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పెంట్యాల పుల్లయ్య, నాయకులు తాళ్లూరి జీవన్, బచ్చు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాలలపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు

- **మాల మహానాడు జిల్లా నేతలు**

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగింది ,ఈ సమావేశమునకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ మాలలపై ఎమ్మార్పీఎస్ నాయకులు కళాకారులు చేస్తున్న అసత్య ప్రచారాలు దూషణలు మానుకోవాలని హెచ్చరించారు ,రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలను చైతన్య పరిచేందుకు మాలలపై జరుగుతున్న అసత్య ప్రచారాన్ని ప్రజలకు తెలియజేసేందుకు జనవరి 15 నుండి గ్రామాల్లో మండలాల్లో పర్యటించి మాలలను చైతన్య పరుస్తామని గుంతేటి తెలిపారు మాల మహానాడు గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించిన ఎస్సీ రిజర్వేషన్లను మాల మాదిగ ఉపకులాల లో లబ్ధి పొందిన వారు విద్య ద్వారా ప్రతిభ ఆధారంగా రిజర్వేషన్లను పొందారని మాదిగల అవకాశాలను మాలలు గుంజుకోలేదని అందరూ అభివృద్ధిని సాధించాలని లింగాల రవికుమార్ అన్నారు .ఇప్పటివరకు మాల మాదిగ ఉప కులాల జనాభా



ఎవరు ఎంత మేరకు రిజర్వేషన్లు పొందారో ప్రభుత్వపరంగా ఎలాంటి సర్వే జరగలేదని అలాంటప్పుడు మాలలే ఎక్కువ లబ్ధి పొందారని ఎలా అంటారని లింగాల ప్రశ్నించారు ప్రస్తుత జనాభా ప్రకారం 15% నుండి 20% కు ఎస్సీ రిజర్వేషన్ లు పెంచాలని ప్రైవేటు లో రిజర్వేషన్లు అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నేతలు వరద నరసింహారావు దామల్ల సత్యనారాయణ కొరివి దయానంద్ కొట్టే సుధాకర్ గాదరి బాబు సప్పిడి ప్రభాకర్ దాసరి శ్రీనివాస్ తలారి రాధాకృష్ణ పేరం మల్లయ్య కొరివి భాస్కర్ కామ ప్రభాకర్ జి శ్రీనివాస్ కరాటే వేణు మేనయ్య కొప్పుల రామారావు కాసి మల్ల వెంకటేశ్వర్లు ఫిరంగి నరసింహారావు గురుమూర్తి గుండ మాల అంజి రెంటాల ఉపేందర్ బాలకృష్ణ మహిళా నాయకురాలు నీలవేణి తదితరులు పాల్గొన్నారు.